క్లుప్తంగా

బహుజనుల అభ్యున్నతికి పాటుపడాలి



నందిపేట్(ఆర్మూర్): రాష్ట్రంలోని బహుజనుల అభ్యున్నతికి ప్రభుత్వం పాటుపడాలని ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సాగర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు నందిపేట డిప్యూటీ తహసీల్దార్ వసంతరావుకు వారు వినతిపత్రం అందజేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీలకు నాణ్యమైన ఉచిత విద్య, అత్యాధునికమైన వసతులతో మంచి వైద్యం, పనికి తగ్గ వేతనం, ఉపాధి, నివసించడానికి ఇల్లు, అర్హులైన వారికి సాగునీటి వసతితో ఎకరం భూమి ఇవ్వాలని కోరారు. లేదంటే నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. నాయకులు శ్రీకాంత్, భూమేష్, అనిల్, మనోజ్ పాల్గొన్నారు.

విద్యార్థి దశ ఎంతో కీలకం



మోర్తాడ్: విద్యార్థి దశ ప్రతి ఒక్కరిలో కీలకమైనదని ఈ దశలో తీసుకునే నిర్ణయాలే జీవితంలో బాగుండటానికి మార్గాలను సూచిస్తాయని వ్యక్తిత్వ వికాస నిపుణుడు అరవింద్ అన్నారు. మండలంలోని సుంకెట్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం గురించి ఒక రోజు శిక్షణ ఇచ్చారు. టీహెచ్ఈ(ది) అనే ఇంగ్లీష్ పదంలోనే తెలుగు, హిందీ, ఇంగ్లీష్ అనే మూడు భాషలు ఉన్నాయని వివరించారు. ఇలా ఎన్నో రకాల ఉదాహరణలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. జీవితంలో పైకి ఎదగాలంటే లక్ష్యంను నిర్దేశించుకోవాలని సూచించారు. మనిషి బ్రతకడం కాదు జీవించడం నేర్చుకోవాలని చెప్పారు. శిక్షణ అనంతరం మోటివేటర్‌ను హెచ్‌ఎం సంతోష్‌కుమార్, ఉపాధ్యాయులు సత్కరించారు.

ఐదు అంశాలను పరిష్కరించాలి



మోర్తాడ్: ప్రజలకు అవసరమైన ఐదు అంశాలు విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లును ప్రభుత్వం అందించాలని ధర్మసమాజ్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఎంతో మంది పేదలకు ఈ ఐదు అంశాలను ఉచితంగా అందిస్తే వారి జీవితం సుఖంగా సాగుతుందని చెప్పారు. బుధవారం ఐదు అంశాల అమలు కోసం మోర్తాడ్ తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. మండల అధ్యక్షుడు ఉమేష్ మహారాజ్, నాయకులు రాజు, రాము, పద్మ, నర్సయ్య, గంగసాయిలు, రాజేశ్వర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రీడల విజయోత్సవాలు

వేల్పూర్: మండలంలోని కుకునూర్ హైస్కూలులో బుధవారం మండలస్థాయి క్రీడల విజయోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఇటీవల మోతె ఉన్నత పాఠశాలలో జరిగిన మండలస్థాయి క్రీడలలో కుకునూర్ హైస్కూలు విద్యార్థులు ప్రతిభ కనబరచి జూనియర్ బాలికల కబడ్డీ, జూనియర్ బాలికల వాలీబాల్, సబ్‌జూనియర్ బాలికల వాలీబాల్ పోటీలలో గెలుపొందారు. దీంతో హెచ్‌ఎం హరిచరణ్, క్రీడల కోసం శిక్షణ ఇచ్చిన గెస్ట్ పీఈటీ ప్రసాద్‌ను శాలువాతో సన్మానించారు. క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన ఆడెపు శ్రీజాకు గ్రామానికి చెందిన లింబాద్రి చేతి గడియారాన్ని బహుమతిగా ఇచ్చారు. ఆమెతో పాటు క్రీడలలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. ఉపాధ్యాయులు, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

ధాన్యానికి బోనస్ ఇవ్వాలి



రుద్రూర్: సకాలంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనందున ప్రయివేట్‌గా విక్రయించిన వరి ధాన్యానికి కూడా రూ.500 బోనస్ ఇవ్వాలని పోతంగల్ రైతులు డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం వారు పోతంగల్ మండలకేంద్రంలోని తహసీల్ కార్యాలయానికి తరలివెళ్లి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ధాన్యం కోతల తర్వాత ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు లేక చాలామంది రైతులు దళారులను ఆశ్రయించి ప్రయివేటుగా ధాన్యం విక్రయించారు. అదే సమయంలో అకాల వర్షాలు కంటి మీద కునుకు లేకుండా చేశాయి. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో తక్కువ ధరకు విక్రయించాల్సి వచ్చింది. వీటికి బోనస్ ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. బజరంగ్ హన్మాండ్లు, గంధం మోహన్, భీమ్‌రావ్, శంకర్, బీరుగొండ తదితరులు ఉన్నారు.

పార్కుపై పట్టింపేది?

- కళావిహీనంగా ఎస్సారెస్పీ పార్కు
- నిర్వహణ మరచిన అధికారులు

బాల్కొండ : శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ దిగువన ఏర్పాటు చేసిన పార్కు కళావిహీనంగా మారింది. ప్రాజెక్టు పర్యాటకులు సేద తీరేందుకు పార్కును ఏర్పాటు చేయగా.. నిర్వహణపై అధికారులు, సిబ్బందికి పట్టింపు లేకపోవడంతోనే ఈ దుస్థితి నెలకొందని పలువురు ఆరోపిస్తున్నారు.

2014లో ఏర్పాటు..

ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ దిగువన రూ. 6కోట్ల నిధులతో పార్కు పనులు చేపట్టగా.. 2014లో ప్రారంభించారు. అప్పటి నుంచి ఎస్సారెస్పీ సందర్శనకు వెళ్లే పర్యాటకులు పార్కులో సేద తీరేవారు. గతంలో ప్రాజెక్ట్ నిర్వహణను స్థానిక యువజన సంఘాలకు టెండర్ ద్వారా అప్పగించారు. అప్పటి నుంచి పార్కును యువజన సంఘాలు నిర్వహణ చేపడుతూ నడిపించాయి. ఈమేరకు పర్యాటకుల వద్ద ఒక్కరికి రూ.20 రుసుం వసూలు చేసేవారు. కానీ గత ఏడాది క్రితం ఎకో టూరిజం పేరుతో టూరిజం శాఖ పార్కును తీసేసుకుంది. కానీ నిర్వహణ మాత్రం మరిచింది. దీంతో పార్కు లోపల చెత్తాచెదారం పేరుకు పోయింది. అంతేకాకుండ పార్కులో వాటర్ ఫౌంటెయిన్ పనిచేయడం లేదు. పార్కు ప్రాంగణం పిచ్చి మొక్కలతో నిండిపోయింది.



పార్కులో పనిచేయని వాటర్ ఫౌంటెయిన్

పట్టించుకోని టూరిజం శాఖ..

శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ వద్ద ఎకో టూరిజం ఏర్పాటు చేస్తామని గతేడాది టూరిజం శాఖ ఎస్సారెస్పీలో సర్వే నిర్వహించారు. టూరిజం అభివృద్ధి కోసం ప్రాజెక్ట్ హౌజ్, పార్కును అప్పగించాలని కోరారు. దీంతో ఇరిగేషన్ శాఖ టూరిజం శాఖకు అప్పగించింది. నిర్వహణను చూసుకోవాల్సిన టూరిజం శాఖ పట్టించుకోవడం లేదు. టూరిజం శాఖకు అప్పగించామని ఇరిగేషన్ వాళ్లు పట్టించుకోవడం లేదు. దీంతో రెండు శాఖ సమన్వయ లోపంతో పార్కు అధ్వానంగా తయారయింది. ఇప్పటికైనా పాలకులు స్పందించి పార్కును శుభ్రం చేసి, నిర్వహణ సక్రమంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని పర్యాటకులు కోరుతున్నారు.



పార్కు ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలు



పగిలిన సిమెంట్ బెంచీలు

టూరిజంకు అప్పగించాం..

ప్రాజెక్ట్ దిగువన ఉన్న పార్కును టూరిజం శాఖకు గతేడాది అప్పగించాం. ప్రస్తుతం ఇరిగేషన్ శాఖ నుంచి ఎలాంటి చర్యలు చేపటే అవకాశం లేదు. సమస్యను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. నిర్వహణ కోసం స్థానికులకైన అప్పగించాలని సూచించాం. – అక్తర్, ఏఈఈ, ఎస్సారెస్పీ

సరైన సమాచారాన్ని సేకరించాలి



ఆర్మూర్‌లో సర్వేను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ రాజు..



ఆలూర్‌లో..

ఆర్మూర్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వేలో సిబ్బంది తప్పులు లేకుండా సరైన సమాచారాన్ని మాత్రమే సేకరించాలని ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు సూచించారు. పట్టణంలోని 33, 35వ వార్డుల్లో కొనసాగిని సర్వేను బుధవారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఎన్యుమరేటర్లకు పలు సూచనలిచ్చారు.

పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండలం కేంద్రంలో బుధవారం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేను తహసీల్దార్ రమేష్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని ఎన్యుమరేటర్లకు సూచించారు. ఇప్పటి వరకు ఆలూర్ గ్రామంలో 94 శాతం సర్వే పూర్తయిందన్నారు. రెండు రోజుల్లో వంద శాతం పూర్తవుతుందన్నారు. ఆర్ఐ రఫీక్, జీపీ కార్యదర్శి రాజ లింగం, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

డాటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ



డాటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ ఇస్తున్న అధికారులు

బాల్కొండ: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సమగ్ర కుటుంబ సర్వే వివరాల నమోదు కోసం ఆపరేటర్లకు శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో విజయ్‌భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. సర్వే నమోదు వివరాలను ఆన్‌లైన్ చేయాలన్నారు. సర్వే నివేదిక అంశాలను తప్పులు దొర్లకుండ నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో గంగామోహన్, ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

'డబ్బులు చెల్లించకపోతే చదువు చెప్పం'

వర్ని: ఓ కళాశాల యాజమాన్యం డబ్బులు చెల్లించకపోతే చదువు చెప్పమంటూ విద్యార్థులను ఇంటికి పంపించిన ఘటన వర్ని మండల కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది. మండలకేంద్రంలోని విజయ జూనియర్ కళాశాల ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు రూ.2వేల చొప్పున డబ్బులు చెల్లించాలని లేకపోతే చదువు చెప్పమని, చెల్లించని వారు కళాశాల నుంచి ఇంటికి వెళ్లిపోవాలని చెబుతున్నారు. ప్రభుత్వం నుంచి ఫీజు స్కాలర్‌షిప్‌డబ్బులు రావడం లేదని విద్యార్థులే ఫీజు చెల్లించాలని కళాశాల యాజమాన్యం పేర్కొన్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై బుధవారం విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సునీల్‌తో వాగ్వాదానికి దిగారు. ప్రభుత్వం ఇస్తున్న రీయింబర్స్‌మెంట్ డబ్బులు తీసుకుంటూ అదనంగా రూ.2వేలు చెల్లించాలని యాజమాన్యం డిమాండ్ చేస్తుందని పలువురు ఆరోపించారు. ప్రభుత్వం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ రాకపోవడంతో విద్యార్థుల నుంచి రూ.2వేలు వసూలు చేస్తున్నామని కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సునీల్ వెల్లడించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

బాల్కొండ: ముప్కాల్ మండలం నల్లూర్ గ్రామంలో పలువురు బాధిత కుటుంబాలకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముత్యంరెడ్డి అందజేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏర్గట్ల మండలంలో

మోర్తాడ్: ఏర్గట్ల మండలంలోని తడపాకల్‌లో పలువురు బాధితులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక నాయకులు పంపిణీ చేశారు. తమకు చెక్కులు మంజూరు చేయించిన కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు సునీల్‌రెడ్డికి బాధిత కుటుంబాలు కృతజ్ఞతలు తెలిపాయి.

కమ్మర్‌పల్లి మండలంలో..

కమ్మర్‌పల్లి: మండలంలోని బషీరాబాద్, కోనసముందర్, నర్సాపూర్ గ్రామాల బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను స్థానిక నాయకులు పంపిణీ చేశారు. ఏఎంసీ చైర్మన్ నర్సయ్య, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు పడిగెల ప్రవీణ్, నాయకులు శ్రీరాముల మురళి, పొడెండ్ల సంజీవ్ యాదవ్, జైడీ శ్రీనివాస్, ధర్పల్లి రాకేష్, రమేష్‌గౌడ్, వెంకటేష్, సుధాకర్ పాల్గొన్నారు.

వేల్పూర్ మండలంలో..

వేల్పూర్: మండలంలోని పచ్చలనడ్కుడ గ్రామంలో ముగ్గురు బాధితులకు మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేశారు. కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు టక్కరి గంగాధర్, మోహన్, భూమన్న, చక్రపాణి, గడ్డల నర్సయ్య, సదానందం, నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.



నల్లూర్‌లో చెక్కులను అందజేస్తున్న నాయకులు



కమ్మర్‌పల్లి మండలంలో..



పచ్చలనడ్కుడలో..



తడపాకల్ గ్రామంలో..

ఆధ్యాత్మికం..

వైభవంగా విగ్రహాల ప్రతిష్ఠాపన



నందిపేట్(ఆర్మూర్): మండలంలోని మల్లారంలో బుధవారం గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు వైభవంగా జరిగాయి. రెండు రోజులుగా జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా బుధవారం వేద పండితులు మంత్రోచ్ఛరణల మధ్య దేవత విగ్రహాలను గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా నిర్మించిన ఆలయంలో ప్రతిష్ఠించారు. ఈసందర్భంగా గ్రామస్తులు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. విగ్రహాల దాత నందిపేటకు చెందిన రమణరెడ్డిని సన్మానించారు. భక్తులకు గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

నేడు స్వర్ణామృత ప్రాశన పంపిణీ

నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలోని కేదారీశ్వర ఆశ్రమంలో గురువారం చిన్న పిల్లలకు స్వర్ణామృత ప్రాశన పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆశ్రమ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. కేదారీశ్వర ఆశ్రమం వ్యవస్థాపకుడు మంగిరాములు మహారాజ్ ఆధ్వర్యంలో చేపట్టే ఈ కార్యక్రమంలో 15 సంవత్సరాలలోపు పిల్లలకు చుక్కల మందులు వేయబడుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఘనంగా గంగా హారతి

నందిపేట్ (ఆర్మూర్): మండలంలోని ఉమ్మెడ గోదావరి నది తీరాన కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకుడు మంగిరాములు మహారాజ్ ఆధ్వర్యంలో గంగా హారతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావరి పరివాహక ప్రాంతంలోని ఉమామహేశ్వర ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నది తీరాన శివలింగానికి బ్రాహ్మణోత్తముల మంత్రోచ్ఛారణలతో పూజలు నిర్వహించారు. అనంతరం గోదావరి నదికి హారతి ఇచ్చి, పూజలు చేశారు. మాజీ సర్పంచ్ ఉమ్మెడ పోశెట్టి, బీజేపీ నాయకులు కోటపాటి నరసింహ నాయుడు, భక్తులు పాల్గొన్నారు.



గోదావరి నది తీరాన పూజలు చేస్తున్న స్వామీజీ

సంక్షిప్తం

ఎల్‌ఈడీ బల్బుల అందజేత



మాక్లూర్: మండలంలోని కల్లెడి ప్రభుత్వ పాఠశాలకు బుధవారం స్థానిక యంగ్‌స్టార్ యూత్ సభ్యులు ఎల్‌ఈడీ బల్బులను అందజేశారు. హెచ్‌ఎం ఎస్‌ఆర్ నాగరాజు, ఉపాధ్యాయులు యూత్ సభ్యులను అభినందిచారు.

ఫార్మసీ విద్యార్థులకు అవగాహన



మాక్లూర్: మండలంలోని దాస్‌నగర్ వద్దగల వీఆర్‌ఈసీ కళాశాలలో బుధవారం ఫార్మసీ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా కార్యక్రమంలో వీఆర్‌ఈసీ చైర్మన్ నరేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అతి త్వరలో ఉద్యోగం సాధించాలంటే అది ఫార్మసీ విద్యతోనే సాధ్యపడుతుందన్నారు. అందుకు గత రెండు మూడు సంవత్సరాలుగా విద్యార్థులు ఫార్మసిలో చేరటానికే ఇష్టపడుతున్నారన్నారు. అందుకు 60 సీట్లకు పరిమితంగా ఉన్న ఫార్మసి విభాగంలో 100 సీట్లకు పెంచటం జరిగిందన్నారు. డాక్టర్ ఆకుల విశాల్, ప్రిన్సిపాల్ సురేష్, గణేష్ ఫార్మసి విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలకు విరాళం అందజేత



బోధన్: సాలూర మండలంలోని తగ్గెల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు బుధవారం గ్రామాభివృద్ధి కమిటీ రూ.13వేల విరాళం అందజేసింది. హెచ్‌ఎం దాసరి ధన్‌రాజ్, ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

హైకోర్టు తీర్పుపై హర్షం

బోధన్‌టౌన్ (బోధన్): రాష్ట్ర ప్రభుత్వం తరఫున జీవో నెం 16కు అనుకూలంగా హైకోర్ట్ తుది తీర్పు ఇవ్వడంపై తెలంగాణ ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పైస వినోద్ కుమార్ హర్ష వ్యక్తం చేశారు. ఈమేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఉద్యోగులకు సహకరించిన సీఎం వంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, సీఎం సలహాదారు నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ అడ్వకేట్ జనరల్‌కు ధన్యవాదాలు తెలిపారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



బాల్కొండ: మండలంలోని వన్నెల్(బి)గ్రామంలో బుధవారం మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి ప్రశాంత్‌రెడ్డి చిత్రపటాలకు బీఆర్‌ఎస్ నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. మండలంలోని వన్నెల్(బి) నుంచి ముప్కాల్ మండలం వేంపల్లి, వరకు తారురోడ్డు నిర్మాణం కోసం గత ప్రభుత్వం రూ.కోటి నిధులు మంజూరు చేయడంతో ప్రస్తుతం పనులు పూర్తయ్యాయన్నారు. దీంతో వారు హర్షం వ్యక్తం చేశారు. బాల్కొండ సహకార సంఘం చైర్మన్ సురాజ్‌రెడ్డి, పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీకాంత్‌చారి, నాయకులు పన్నాల గంగారెడ్డి, సాయన్న, సాగర్, పోశెట్టి పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

బాల్కొండ: ముప్కాల్‌కు చెందిన కోటగిరి రాజు అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబానికి బుధవారం స్థానిక నిషిత గ్రూప్ చైర్మన్, బీజేవైఎ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాయకుడు సంతోష్ రూ.5వేల ఆర్థిక సహాయం ప్రకటించారు. నగదును బాధితకుటుంబ సభ్యులకు ముప్కాల్ పరిరక్షణ సమితి అధ్యక్షుడు శ్రీకాంత్, సభ్యులు అందజేశారు.

ట్రస్మా జిల్లా అధ్యక్షుడికి సన్మానం

బోధన్‌టౌన్(బోధన్): నూతనంగా ఎన్నికైన ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కొడాలి కిశోర్‌కుమార్‌ను బుధవారం కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్‌లు బంటు సాయిలు, భద్రరావ్ మర్యాదపూర్వకంగా కలిసి, సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక క్వారీ పరిశీలన

బోధన్‌రూరల్: మండలంలోని సిద్ధాపూర్ గ్రామ శివారులోని ఇసుక క్వారీని బుధవారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో పరిశీలించారు. ఇటీవల మంజీర నదిలో ఇసుక తవ్వకాలకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. ఇసుక ట్రాక్టర్లు భారీగా వస్తుండటంతో తమ పొలాలకు వేసుకున్న పైపులు పగిలిపోతున్నాయని స్థానిక రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ట్రాక్టర్లను అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న సబ్‌కలెక్టర్, తహసీల్దార్‌తో కలిసి అక్కడికి వెళ్లి గ్రామస్తులతో మాట్లాడారు. అనంతరం వేబిల్లులు తనిఖీ చేసి ట్రాక్టర్లను ఇసుక రవాణాకు అనుమతించారు.

పశువులకు సకాలంలో వైద్యం అందించాలి



మాక్లూర్: పశువులకు సకాలంలో వైద్యం అందించాలని, ఎప్పటికప్పుడు పెంపకందారులకు తగు సూచనలు, సలహాలు ఇవ్వాలని జిల్లా పశుసంవర్ధశాఖ అధికారి జగన్నాథచారి పశువైద్య సిబ్బందికి సూచించారు. మండలంలోని ముల్లంగి (బి) గ్రామంలో బుధవారం మండల పశువైద్యాధికారి ఉమా సహేర్ ఆధ్వర్యంలో సిబ్బంది పశువులకు గర్భకోశవ్యాధి చికిత్సలను నిర్వహించారు. శిబిరాన్ని జగన్నాథచారి పర్యవేక్షించి, మాట్లాడారు. ఇటీవల కొన్ని పశువులు అకాల మృతి చెంది పశు పెంపకందారులు నష్టపోయారని విచారం వ్యక్తం చేశారు. పశువైద్యులు అన్ని సమయాల్లోను వైద్యం అందించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. వినిత, సుధీర్, అహ్మద్, లక్ష్మి, పుష్ప, శ్యామల, గంగాధర్, పశువు పెంపకందారులు పాల్గొన్నారు.

ఎల్‌వోసీ మంజూరు

కమ్మర్‌పల్లి: మండలంలోని కోనసముందర్ గ్రామానికి చెందిన సత్యగంగు వైద్య చికిత్స కోసం రూ.1.25లక్ష ఎల్‌వోసీ మంజూరి అయింది. బుధవారం సంబంధిత పత్రాలను బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఎల్‌వోసీ మంజూరు చేయించిన సునీల్‌రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 –	గ్లాడియేటర్-2 (తెలుగు)-9.35 7.35 లక్కీ భాస్కర్ 12.50 10.50 అమరన్(తెలుగు)-4.05
స్క్రీన్-2 –	డమ్మీ మూవీస్ -3.00 5.30 8.00 10.30
స్క్రీన్-3 –	కంగువ (తెలుగు)-12.00 3.20 6.40 10.00
స్క్రీన్-4 –	అమరన్(తెలుగు)-11.30 మట్కా(తెలుగు)-3.00,6.25,9.50

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	అమరన్ -10.30 4.25 10.30 లక్కీ భాస్కర్(తెలుగు)-1.30 7.40
స్క్రీన్-3	కంగువ(2డీ-తెలుగు)-10.30 4.30 10.40 అమరన్ -1.30 7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	కంగువ 3డీ తెలుగు-11.50 3.15 6.40 10.10
స్క్రీన్-2	గ్లాడియేటర్-2 (తెలుగు)-12.10 మట్కా(తెలుగు)-3.35 7.00 క(తెలుగు)-10.25
స్క్రీన్-3	అమరన్(తెలుగు)- 11.45 3.15 6.50 లక్కీ భాస్కర్(తెలుగు)-10.25
స్క్రీన్-4	క(తెలుగు)-1.00 లక్కీ భాస్కర్(తెలుగు)-4.15 గ్లాడియేటర్(తెలుగు)- 7.30 అమరన్(తెలుగు)- 10.45
లలితామహల్	దేవర పార్ట్-1 (తెలుగు)
దేవి	మట్కా (తెలుగు)
నటరాజ్	అమరన్(తెలుగు)
విజయ్	కంగువ 3డీ (తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	77,300	వెండి(కిలో)	94,000
22 క్యారెట్స్	71,317		– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

రెడ్‌క్రాస్ సేవలు అభినందనీయం



బోధన్‌టౌన్(బోధన్): బోధన్ డివిజన్ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సేవలు అభినందనీయమని సబ్‌కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. బోధన్‌లోని లయన్స్ కంటి ఆస్పత్రి భవనం ఆవరణలో బుధవారం సొసైటీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి సబ్‌కలెక్టర్ హాజరై రెడ్‌క్రాస్ సొసైటీ ఈ ఏడాదిలో నిర్వహించిన కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. 2,569 యూనిట్ల రక్తాన్ని రక్తదాన శిబిరాల ద్వారా సేకరించడం, 1004 మంది తలసేమియా వ్యాధిగ్రస్తులకు రక్తాన్ని అందించి, వారికి అవసరమగు మందులను అందించినట్లు సొసైటీ సభ్యులు తెలిపారు. సొసైటీ జిల్లా అధ్యక్షుడు బుస్స అంజనేయులు, ఏసీపీ శ్రీనివాస్, తహసీల్దార్ విఠల్, డివిజన్ అధ్యక్షులు బసవేశ్వర్‌రావ్, జిల్లా కోశాధికారి రవిందర్, రాష్ట్ర ఎగ్జిక్యూటీవ్ సభ్యులు తోట రాజశేఖర్, కొడాలి కిశోర్‌కుమార్, శ్రీనివాస్‌రావ్, జిల్లా ఎగ్జిక్యూటీవ్ సభ్యులు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.